# పెద్ది ప్రచారం షురూ..

- తొలిరోజు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రచారం
- భగవంతుడి ఆశీస్సులతో మళ్లీ గెలుస్తా
- నర్సంపేట ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


నల్లబెల్లి: మూడుచెక్కలపల్లెలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేటరూరల్, నవంబర్ 4: నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ మేరకు శనివారం నర్సంపేట పట్టణం ద్వారకపేటలోని భూదేవి, శ్రీదేవి సమేత వేణుగోపాల-వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు పెద్ది దంపతులకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో జరిగిన స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పెద్ది దంపతులు వేడుకున్నారు. వేదపండితులు ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అర్చకులు ఇచ్చిన ఆతిథ్యాన్ని వారు స్వీకరించి స్వామి వారి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో మళ్లీ తానే ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. తర్వాత ఎమ్మెల్యే దంపతులు నల్లబెల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు రామసహాయం శ్రీదేవి-సుధాకర్‌రెడ్డి, మినుముల రాజు, శీలం రాంబాబు, నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, రాయిడి దుష్యంత్‌రెడ్డి, బైరి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..**

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన చాలామంది బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సింగాపురం గ్రామానికి చెందిన వాంకుడోత్ అజయ్, వాంకు డోత్ యువరాజ్, భూక్యా అనిల్‌తోపాటు మరో 8 మంది పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, యూత్ కన్వీనర్ మచ్చిక రవితేజ పాల్గొన్నారు.

**అభివృద్ధికి పట్టం కట్టాలి..**

నల్లబెల్లి: నర్సంపేట నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకొచ్చానని, ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. శనివారం ఉదయం 7.30 గంటలకు తన సొంత మండలమైన నల్లబెల్లి మండలకేంద్రంలో పెద్ది సతీసమేతంగా పాల్గొని బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని మూడుచెక్కలపల్లెలో తన తొలి ప్రచారాన్ని చేపట్టగా, పెద్దికి మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలుకుతూ భారీగా తరలివచ్చిన బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి పెద్దదిక్కుగా ఉన్న రంగాయ చెరువును రిజర్వాయర్‌గా మార్చి గోదావరి జలాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. రామప్ప నుంచి రంగాయ చెరువుతోపాటు పాకాల, మాదన్నపేట చెరువులకు గోదావరి జలాలను తరలించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశామన్నారు. డివిజన్‌లో వ్యవసాయం, విద్య, వైద్యానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. నాడు గుక్కెడు తాగునీరు అందించలేని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల పేరుతో ఈ ప్రాంత ప్రజలను నట్టేట ముంచేందుకు భూటకపు వాగ్దానాలతో ఓట్ల కోసం వస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రచారంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, సర్పంచ్‌లు నానెబోయిన రాజారాం, బానోత్ పూల్‌సింగ్, కరివేదుల వెంకట్‌రెడ్డి, గొనె శ్రీదేవి, ఊరటి అమరేందర్‌రెడ్డి, లావుడ్యా తిరుపతి, రవినాయక్, మండల ఎన్నికల ఇన్‌చార్జి చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జీలు గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లి శివాజీ, ప్రతాప్‌సింగ్, నాయకులు అంబరగొండ రాజు, అఖిల్ పాల్గొన్నారు.

# రెండో రోజు 12 నామినేషన్లు

- తూర్పులో 2, పశ్చిమలో 1, పరకాలలో 4, వర్ధన్నపేటలో 2, నర్సంపేటలో 3 నమోదు
- నేడు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయాలకు సెలవు.. రేపు పునఃప్రారంభం

వరంగల్/హనుమకొండ/పరకాల/వర్ధన్నపేట/నర్సంపేట, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు శనివారం నామినేషన్ల పర్వం కొనసాగింది. వరంగల్ తూర్పు నియోజవర్గంలో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. గ్రేటర్ కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా నామినేషన్లు స్వీకరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా త్రిపురోజు రవికుమార్, స్వతంత్ర అభ్యర్థిగా కొత్తగట్టు రవి నామినేషన్ వేశారు. రెండు రోజుల్లో ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. నేడు ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్ల స్వీకరణ ఉండదని ఎన్నికల నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. సోమవారం పునఃప్రారంభం కానుంది. హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఒక నామినేషన్ దాఖలైంది. కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, హనుమకొండ ఆర్డీవో ఎల్.రమేశ్ నామినేషన్ స్వీకరించారు. పరకాలలో నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి అబ్బాడి, గీసుకొండ మండలం మొగిలిచర్లకు చెందిన గనిపాక కోర్నేల్, గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన అంది కుమారస్వామి, ఉల్లెంగల అశోక్ పవన్ స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్‌వో శ్రీనివాస్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. రెండు రోజుల్లో ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే, వర్ధన్నపేట ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకడేకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి హనుమకొండ మండలానికి చెందిన ఇసంపెల్లి వేణు, స్వతంత్ర అభ్యర్థిగా ఐనవోలు మండలం వనమాల కనపర్తికి చెందిన నేనా ప్రేమ్ రెడీ రిటీక నామినేషన్ పత్రాలు అందించారు. నర్సంపేట నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో మొత్తం నామినేషన్ల సంఖ్య ఐదుకు చేరింది. నర్సంపేటలోని రిటర్నింగ్ కార్యాలయంలో దుగ్గొండికి చెందిన నూనె అనిల్‌కుమార్, ముసికి అమర్, నెక్కొండకు చెందిన బాషబోయిన సురేశ్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లను రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి అందజేశారు.


కలెక్టరేట్‌లో పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

## పోలింగ్ సామగ్రిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

ఖిలావరంగల్, నవంబర్ 4: శాసన సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామగ్రి శనివారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పీ ప్రావీణ్య పరిశీలించారు. జిల్లాలోని వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని 791 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ సామగ్రి సిద్ధంగా ఉందని తెలిపారు. కామన్ అడ్రస్ ట్యాగ్స్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ కరదీపిక, పోలింగ్ అధికారుల చెక్ లిస్ట్, ఎంసీసీ నియమావళి తదితర సామగ్రిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## రిజిస్ట్రేషన్ పొడిగింపు

నయీంనగర్, నవంబర్ 4: ఫిట్ ఇండియా క్విజ్-2023 కోసం పాఠశాల రిజిస్ట్రేషన్‌ను ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు, గరిష్ఠ సంఖ్యలో పాఠశాలలు, విద్యార్థులు పాల్గొనేందుకు నమోదు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని జిల్లా యువజన, క్రీడల అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిట్ ఇండియా క్విజ్-2023 ప్రిలిమినరీ రౌండ్‌కు రిజిస్ట్రేషన్ అయిన విద్యార్థులు హాజరైన తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫీజును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తిరిగి చెల్లించాలని క్రీడల అధికారి తెలిపారు. ఈ క్విజ్ పోటీల్లో రాష్ట్రం నుంచి అత్యధిక విద్యార్థులు పాల్గొనేలా చూడాలని వారు కోరారు.

## శబరిమల వెళ్లేందుకు అద్దెకు ఆర్టీసీ బస్సులు

నర్సంపేట, నవంబర్ 4: శబరిమలకు వెళ్లే భక్తులకు అద్దెకు ఆర్టీసీ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి శనివారం తెలిపారు. ఆర్టీసీ ఇటీవల 700లకు పైగా కొత్త సూపర్ లగ్జరీ బస్సులు సమకూర్చుకుందని, సుశిక్షితులైన డ్రైవర్లతో భద్రమైన ప్రయాణానికి అవకాశం కల్పిస్తున్నదని చెప్పారు. ఈ బస్సుల్లో టీవీ, సెల్‌ఫోన్ చార్జింగ్ పాయింట్లు ఉంటాయన్నారు. ఇద్దరు పదిశ్లే మణికంఠస్వాములు, ఇద్దరు వంట మనుషులు, సామగ్రి సర్దేందుకు ఒక మనిషికి సీటు ఉచితంగా పొందవచ్చన్నారు. ఒకటి, అంతకంటే ఎక్కువ బస్సులు బుక్ చేసిన గురుస్వామికి, బుక్ చేసిన వ్యక్తికి బస్సుపై రూ.300 కమిషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. శబరిమలై వెళ్లి వచ్చే దారిలో ఇతర పుణ్యక్షేత్రాలను కూడా దర్శించుకోవచ్చని వివరించారు. పూర్తి వివరాలకు 9959226052 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.


మాట్లాడుతున్న డీఎం ప్రసన్నలక్ష్మి

## 'సెయింట్ పీటర్స్'లో మాక్ అసెంబ్లీ

నయీంనగర్, నవంబర్ 4: హనుమకొండ టీవీ టవర్ కాలనీలోని సెయింట్ పీటర్స్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు అధికార పార్టీ, తొమ్మిదో తరగతి విద్యార్థులు ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిత మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయ నైపుణ్యం కూడా పెంపొందించే ఆలోచనతో ఈ మాక్ అసెంబ్లీ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సెయింట్ పీటర్స్‌లో మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు

# రెండో విడత నర్సంపేట నుంచి..

- 13 నుంచి ఉమ్మడి జిల్లాలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పర్యటన
- తొమ్మిది చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించనున్న సీఎం కేసీఆర్

వరంగల్, నవంబర్ 4( నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఎన్నికల ప్రచార ప్రక్రియలో భాగంగా బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలో రెండో విడత సభల షెడ్యూల్ ఖరారైంది. పది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి తొమ్మిదిచోట్ల ప్రజా ఆశీర్వాద సభలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను తెలియజెప్పనున్నారు. ఈ నెల 13న నర్సంపేట, 14న పాలకుర్తి, 17న పరకాల, 18న చేర్యాల (జనగామ), 20న స్టేషన్‌ఘన్‌పూర్, 21న డోర్నకల్, 24న ములుగు, భూపాలపల్లి, 28న వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్య మంత్రి ప్రసంగిస్తారు. మొదటి దశ ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ, మహబూబాబాద్, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రచారం పూర్తి చేశారు.

APGVB
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కాశీబుగ్గ శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్

**స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కాశీబుగ్గ శాఖ, వరంగల్ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత: **శ్రీ కతెరశాల వేణుగోపాల్, తండ్రి: సాంబయ్య మరియు శ్రీమతి కతెరశాల కవిత, భర్త: కతెరశాల వేణుగోపాల్**, R/o. H.No. 16-2-193/2, కరీమాబాద్, వరంగల్ జిల్లా **వారికి 13-04-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **13-04-2023** నాటికి రూ. **6,52,935.90/- (ఆరు లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు రూపాయల తొంభై పైసలు మాత్రమే)** మరియు **14-04-2023** నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.
రుణగ్రహీత పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **31 అక్టోబర్ 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) /హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **13-04-2023** నాటికి **రూ.6,52,935.90/- (ఆరు లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు రూపాయల తొంభై పైసలు మాత్రమే)** మరియు **14.04.2023** నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కాశీబుగ్గ శాఖ, వరంగల్ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరణ**

SRO వరంగల్ ఫోర్ట్ లిమిట్స్ పరిధిలో వరంగల్ జిల్లా, వరంగల్, బ్లాక్ నం.3, వార్డ్ నం. 16, మున్సిపల్ నం. 16/203 నుండి 16/207 (పాత), ఇం.నం. 16-3-501, 200.00 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్ల విస్తీర్ణం, కరీమాబాద్ (ఉర్సు) వద్ద గల ఖాళీ ప్లాట్ కలిగిన ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** ఎస్. రజిత ఖాళీ ప్లాట్, **పడమర:** పి. శ్రీనివాస్ ఖాళీ ప్లాట్, **ఉత్తరం:** విక్రయదారు ఖాళీ ప్లాట్, **దక్షిణం:** ప్రతిపాదిత 20 అడుగుల రోడ్.

**తేది: 31-10-2023**
**ప్రదేశం: వరంగల్**
అకౌంట్ నం. 73139736520

సం/-
**అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్,**
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.**